జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 6 | ఆగస్టు | 2025 • పేజీలు : 4

# బస్సు - లారీ ఢీ : తృటిలో తప్పిన ప్రమాదం



**భద్రాచలం, ఆగస్టు 5,ప్రజాజ్యోతి :** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ అవుట్ గేట్ నుంచి బయటకు వెళుతున్న ఆర్టీసీ బస్సును ప్రధాన రహదారిపై వస్తున్న లారీ ఢీకొట్టింది. దీనికి సంబంధించి ఎలాంటి ప్రాణనష్టం లేకపోయినప్పటికీ వాహనాలు దెబ్బతిన్నాయి. వివరాలిలా ఉన్నాయి. మణుగూరు వెళుతున్న ఆర్టీసీ బస్సు ప్రధాన రహదారిపైకి అవుట్ గేట్ నుంచి వెళ్లే సమయంలో సారపాక వైపు వెళుతున్న లారీ డ్రైవర్ ఒకరినొకరు చూసుకోకపోవడంతో బస్సును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రెండు వాహనాలు కొంతమేర ధ్వంసమైనప్పటికీ ప్రాణనష్టం మాత్రం జరగకపోవడంతో ప్రయాణీకులు ఊపిరిపీల్చుకున్నారు.




జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

## ఆస్పిరేషన్ జిల్లా నుండి...
# ఇన్స్పిరేషన్ జిల్లాగా మారాలి

**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 5 ప్రజా జ్యోతి:** జిల్లా ఆస్పిరేషన్ జిల్లాగా కాకుండా దేశానికే ఆదర్శంగా నిలిచే ఇన్స్పిరేషన్ జిల్లాగా రూపాంతరం చెందాల నే లక్ష్యంతో ప్రతి శాఖ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ బాటిల్ సూచిం చారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ జిల్లా స్థాయి అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ప్రణాళిక అధికారి (సిపిఓ) సంజీవరావు అధ్యక్షత వహించగా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన తో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సిపిఓ సంజీవరావు మాట్లాడుతూ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి లో భాగంగా జిల్లాలో

మిగతా 2 లో...

# భద్రాద్రి ఫోటోగ్రాఫర్ కు జాతీయస్థాయి అవార్డు






**భద్రాచలం, ఆగస్టు 5, ప్రజాజ్యోతి:** భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ ఎస్కే షరీఫ్ కు జాతీయ స్థాయి అవార్డు లభించింది. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఏపీ ప్రభుత్వం సృజనాత్మకత, సంస్కృతి కమీషన్ సహకారంతో ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ (ఐఐపీసీ), ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా (పీఏఐ) సంయుక్తంగా నేషనల్ ఫోటో ఎగ్జిబీషన్ నిర్వహించారు. ఈ ఎగ్జిబీషన్ లో షరీఫ్ తీసిన ఫోటో ట్రైబల్ ఫోటో ఆఫ్ ది ఇయర్ అవార్డు 2025కు ఎంపికైంది. ఈ నెల 9న జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకల్లో ఈ అవార్డును అందుకోనున్నట్లు షరీఫ్ తెలిపారు.

# ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్లాంటేషన్ త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 5, ప్రజా జ్యోతి:** ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్లాంటేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ఎర్త్ సైన్స్

మిగతా 2 లో...

# పగుళ్లతో దర్శనమిస్తున్న సాంఘిక సంక్షేమ హాస్టల్

- నేలపై అడు గడుగునా పగుల్లె
- మరుగుదొడ్లు లోపల అంబర్, గుట్కా ప్యాకెట్లతో దర్శనమిస్తున్నాయి
- హాస్టల్ ప్రాంగణం చుట్టూ అడవిని తలపిస్తున్న చెట్లు,
- శిథిలావస్థలో భవనం
- హాస్టల్ కు వార్డెన్ ఉన్నడా, లేడా?

**పినపాక, ఆగష్టు 05(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం,విద్యకు, హాస్టళ్లకు ఎంతో ప్రాధాన్యత ను ఇచ్చింది, అటువంటి తరుణంలో ప్రతిఒక్క హాస్టల్ కు కొత్తగా వర్డెన్ రిక్రూట్మెంట్ చేసింది హాస్టల్ వర్డెన్లకు భవనాలను తమ సొంతఇంటి భవనాలుగా చూసు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ దానికి విరుద్ధంగా పినపాక మండలంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం



మిగతా 2 లో...

## ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్లాంటేషన్ త్వరితగతిన పూర్తి చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)
యూనివర్సిటీ ఆవరణలో జరుగుతున్న చెట్లు తొలగింపు , పరిసరాల క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూనివర్సిటీ ఆవరణలో నిర్మించబోవు భవనాల, కంప్యూటర్ ల్యాబ్లు, తరగతి గదులు వాటికి అనుగుణంగా ప్రదేశాన్ని చదును చేయాలని సూచించారు. యూనివర్సిటీ ఆవరణలో ఖాళీ ప్రదేశంలో విస్తృతంగా ప్లాంటేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించే పనస, టెకోమో, తెల్ల గన్నేరు , మందారం మొక్కలను విస్తృతంగా నాటాలని ఆదేశించారు. యూనివర్సిటీ ఆవరణ అంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాల్వంచ మునిసిపల్ కమిషనర్ సుజాత, ,ఇంజనీరింగ్ సిబ్బంది, యూనివర్సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## జన్ సురక్ష -కుటుంబానికి రక్ష

- **సంవత్సరానికి 20 రూపాయిల ప్రీమియం తో 2లక్షల ప్రమాద భీమా**



**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 5, ప్రజా జ్యోతి:** పాల్వంచ పట్టణ పరిధిలోని కరకవాగులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కిన్నెరసాని శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జన్ సురక్ష క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ పి ఎం జె జె బి వై పథకాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలనీ, కేవలం సంవత్సరానికి 436 రూపాయిలతో జీవిత బీమా, 20రూపాయిలతో ప్రమాద భీమా పొందవచ్చని తెలిపారు. అన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలలో ఈ పథకం పొందవచ్చని తెలిపారు. బ్యాంకులు అందించే వివిధ పథకాల గురించి ప్రజల్లో అవగాహన పెంచే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం , జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయతీ లో జన్ సురక్ష సదస్సులు నిర్వహించడం జరుగుతోందనీ, ప్రతి వ్యక్తి బ్యాంక్ లావాదేవీలపై అవగాహన పెంచుకుని ఆర్థికంగా దృఢంగా, సురక్షితంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత దేశంలోని అన్ని ప్రాంతాల్లో తమ శాఖల ద్వారా ప్రతి భారతీయుడికి బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నదని, జిల్లాలోని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే విధంగా తమ శాఖలు , వినియోగదారుల సేవా కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల ప్రకారం ఖాతాదారులు తమ అన్ని శాఖలు , వినియోగదారుల సేవా కేంద్రాల ద్వారా సులభంగా కె . వై . సి. వివరాలు నవీకరించుకోవచ్చని ఆయన తెలిపారు. ఆన్లైన్ మోసాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ప్రతి గ్రామ పంచాయతీ లో అవగాహన , ఇన్సూరెన్స్ నమోదు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి ఇన్సూరెన్స్ చేయించాలన్నలక్ష్యంతో తమ అన్నిశాఖలు పనిచేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ వెంకట రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, శ్రీమతి భాను పద్మశ్రీ గారు,సి. యస్.పి. జిల్లా కోఆర్డినేటర్ కిషోర్ ,సి. యస్. పి లు అభినవ్, రాము, రవి, చంద్రకళ, సి.ఎఫ్.ఎల్.కౌన్సిలర్లు నవీన్, అంబేద్కర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆస్పిరేషన్ జిల్లా నుండి...
# ఇన్స్పిరేషన్ జిల్లాగా మారాలి

(మొదటి పేజీ తరువాయి...)
వివిధ శాఖలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు విశేష కృషి చేస్తున్న కలెక్టర్ ను అధికారులు సన్మానించారు అనంతరం, కలెక్టర్ మాట్లాడుతూ.. ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ గా గుర్తింపు పొందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు.కేంద్ర ప్రభుత్వం, నీతి అయోగ్ సంయుక్తంగా వెనుకబడిన జిల్లాల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ద్వారా జిల్లాలో అనేక రంగాల్లో విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని, ప్రతి ఉద్యోగి సమర్థంగా పనిచేయడంతోనే జిల్లా ఈ స్థాయికి చేరుకుందని కలెక్టర్ తెలిపారు. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా అన్ని విభాగాల సమన్వయంతో కార్యాచరణ చేపడుతున్నామని, దీని ద్వారా జిల్లా దేశవ్యాప్తంగా ఆదర్శ జిల్లాగా నిలవనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకుడు గుంతలు తవ్వాలి అనే పిలుపుతో జిల్లాలో చేపట్టిన సామూహిక కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల నుండి ప్రారంభమై జిల్లావ్యాప్తంగా విస్తరించి, దేశానికి



ఆదర్శంగా నిలిచిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పిల్లలలో పోషకాహార లోపం, ఎనీమియా వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు వివిధ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మునగాకు వంటివి ఆహారంలో చేర్చడం ద్వారా ఎనీమియా రాకుండా నియంత్రించవచ్చని వివరించారు. వైద్య, మహిళా శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో జిల్లాలో అవసరమైన శిక్షణా తరగతులు నిర్వహించి ఆహారపు అలవాట్లను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి స్మార్ట్ అంగన్వాడీలు, డిజిటల్ తరగతులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ వంటివి ఉపయోగపడుతున్నాయని, సిడిపిఓ, సూపర్వైజర్లు ,అంగన్వాడీ టీచర్లు సమన్వయంతో అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి పరచడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. రేగళ్ల అంగన్వాడీ కేంద్రంలో గతంలో చీకటి, ఉక్క పోత వల్ల పిల్లలు రావడం తగ్గిపోయిందని, ఇప్పుడు విద్యుత్, ఫ్యాన్ వంటివి ఏర్పాటు చేయడం వల్ల పిల్లల హాజరు పెరిగిందని వివరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి అంగన్వాడీ కేంద్రం ,ప్రతి పాఠశాలలో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు ఉన్నటువంటి సమస్యలు , వాటి పరిష్కారాలను నివేదికల సమర్పించడం ద్వారా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని అన్నారు. దీని ద్వారా విద్యారంగంలో అత్యుత్తమ ఫలితాలను సాధించవచ్చు అని కలెక్టర్ తెలిపారు.జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి శాఖలో ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందితో సమన్వయంగా ముందుకు సాగాలని, ప్రతి కార్యక్రమాన్ని లక్ష్య ప్రాతిపదికన అమలు చేయాలని సూచించారు. భవిష్యత్తులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పేరు దేశవ్యాప్తంగా ఆదర్శ అభివృద్ధి జిల్లాగా వినిపించేలా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆకాంక్షిత అభివృద్ధి లక్ష్యాల్లో విశేష కృషి చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, సిపిఓ సంజీవరావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి , మహిళా శిశు సంక్షేమ , వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి ( రిటైర్డ్) , ఉద్యోగులకు, సిబ్బందికి 133 మందికి మెడల్స్, ప్రశంసాపత్రాలు, మెమెంటోలు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. వారి సేవలను గుర్తించి మెచ్చుకోవడం ద్వారా మరింత ఉత్సాహంతో సేవలందించేందుకు ప్రతి ఉద్యోగి ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్య, వైద్య, మహిళా శిశు సంక్షేమ మరియు ప్రణాళిక శాఖ తదితరులు శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పగుళ్లతో దర్శనమిస్తున్న సాంఘిక సంక్షేమ హాస్టల్





(మొదటి పేజీ తరువాయి...)
అందుకు భిన్నంగా, పాతబడ్డ బంగాళాల తో పగుళ్లతో దర్శనమిస్తున్నాయి. కంపు కొడుతున్న మరుగుదొడ్లు బాత్రూములకు కనీసం డోర్లు కూడా సరిగా లేవు బాత్రూములు అపరిశుభ్రంగా ఉండటమే కాకుండా, బాత్రూంల లో, అ ంబార్లు, గుట్కా ప్యాకెట్లతో వాసనలు వెదజిల్లుతున్నాయి. హాస్టల్ ప్రాంగణం చుట్టూ చిన్న చిన్న చెట్లతో అడవిని తలపిస్తున్నాయి ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయింది హాస్టల్ పరిస్థితి ఇలా ఉంటే పిల్లలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొవలసి వస్తుంది .భవనం ఎక్కడ చూసినా పెచ్చులు పేచ్చులుగా ఉన్నాయి స్లాబ్ మీదే కాకుండా నేలపై గచ్చుమీద అడుగడుగునా పగుళ్ళతో ఉన్నాయి. హాస్టల్ వార్డెన్లు మీరు నడుస్తున్నప్పుడు కూడా మీకు ఈ పగుళ్లు కనిపించడం లేదా, హాస్టల్ పై ఎందుకు మీకు ఇంత నిర్లక్ష్యం. అంతేకాకుండా గుమ్మాలు, కిటికీలు కూడా పగుళ్లతో దర్శనమిస్తున్నాయి. సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహం లో ఎస్ టి సెల్ఫ్ మేనేజ్మెంట్ కాలేజీ పిల్లలు కూడా నివసిస్తున్నారు.ఈ హాస్టల్లో రెండు విభాగాలుగా ఉండడంతో హాస్టల్ వార్డెన్లు పట్టించుకోకుండా హాస్టలను గాలికి వదిలేశారు హాస్టల్లో ఎటు వైపు చూసినా కంపు కొడుతున్న దృశ్యాలే ఎందుకు ఈ హాస్టల్ లపై ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. హాస్టల్ వార్డెన్,హాస్టల్లో వర్కర్స్ లేరా, లేక వారికి ప్రభుత్వం జీతాలు ఇవ్వడం లేదా? ఈ వర్షాకాల సమయంలో చుట్టూ గడ్డి,చెత్త, ఉండడంతో రాత్రిపూట పాములు తేల్లు తిరిగే అవకాశాలున్నాయి, సాంఘిక సంక్షేమ అధికారులు, ఏ ఎస్ డబ్ల్యూ ఓ గారు సాంఘిక సంక్షేమ డిడి గారు పినపాక మండలం హాస్టల్ లపై దృష్టి సారించండి కనీసం నెలలో ఒక్కసారైనా దర్శనం ఇవ్వండి సార్ హాస్టల్లో పిల్లల బాధలు కూడా తెలుసుకోని వారి సమస్యలకు పరిష్కారం మార్గం చూపించండి.

# ఆ పూడికతీతపై విచారణ జరపాలి

▪ రేణుక అక్షర మహిళా మండలి డిమాండ్



**మణుగూరు, ఆగష్టు 05, (ప్రజాజ్యోతి) :** కట్టువాగు, కోడిపుంజుల వాగు పూడిక తీత పనుల్లో అవకతవకలు జరిగాయని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సింగరేణి సీఎస్ఆర్ నిధులు కోట్ల రూపాయలు వెచ్చించి తీసిన పూడికతీత పనులు మండలంలో ఎక్కడా కనిపించడంలేదన్నారు. కాల్వల్లో ఎక్కడి చెత్త అక్కడే పేరకపోయి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పూడికతీత పేరు చెప్పి తక్కువ పనులకు ఎక్కువ అంచనా వ్యయం వేపించి డబ్బులు జేబుల్లో వేసుకుని అభివృద్ధి నిధులను పక్కదారి పట్టించారని ఘాటుగా విమర్శించారు. వాగుల్లో పూడికతీత పనులు నామ మాత్రంగా చేయడంతో ఓ మోస్తారు వర్షపాతానికే మణుగూరు వాగులు ఉప్పొంగాయని ఆ పనులపై విజిలెన్స్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అంతేకాకుండా ఆ పనులపై విచారణ జరిపి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లి మణుగూరు పట్టణాన్ని భవిష్యత్తులో ముంపునకు గురికాకుండా కాపాడుకుంటామన్నారు. ఇలాంటి కాంట్రాక్టర్ దోపిడీ వల్ల పట్టణం వర్షాలకు అతలాకుతలం అవుతుందన్నారు. ఈ సందర్భంగా పూడికతీత అసంపూర్తిగా పూర్తి చేసిన చిత్రాలను చూపారు. విచారణ చేయని పక్షంలో నిరవధిక సమ్మె చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు షబానా, సౌజన్య, రేణుక, శ్యామల, సుజాత, శైలజ, పార్వతి, వసంత తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన జియం







**ఇల్లందు, ఆగస్ట్ 5, ప్రజాజ్యోతి :** వన మహోత్సవంలో భాగంగా ఇల్లందు సింగరేణి పాఠశాల ఆవరణంలో మంగళవారం ఏరియా జియం వీసం. కృష్ణయ్య మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ కుటుంబంలో ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి అది పెరిగేలాగా చూడాలని, పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించవచ్చన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగరేణి సంస్థ ప్రతిఏటా వేల ఎకరాల్లో మొక్కలు నాటుతుందని గుర్తు చేశారు. అనంతరం ప్రతి తరగతి గదిని సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను వారి ప్రదర్శనలను పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధనా విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ ను సందర్శించి విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థులకు ప్రకృతితో మమేకం అవ్వాల్సిన అవసరాన్ని వివరించారు. అనంతరం ప్రైమరీ పాఠశాల భాగాన్ని కూడా సందర్శించి అక్కడి తరగతులను పరిశీలించారు. పాఠశాల పరిసరాలు, ఆట స్థలాన్ని పరిశీలించి అక్కడి పరిస్థితులపై సంబంధిత అధికారులతో చర్చించారు. హాజరును పెంచే దిశగా ప్రయత్నాలు చేయాలని మంచి బోధనా విధానాలను అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ఏరియా సేఫ్టీ అధికారి జాకీర్ హుస్సేన్, డీజియం (పర్సనల్) అజ్మీరా తుకారాం, ఎన్విరాల్ మెంట్ అధికారి యన్. సతీష్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ బి. శ్యాం ప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షులు ఎజి. శివ ప్రసాద్, గుర్తింపు సంఘ బ్రాంచ్ సెక్రటరీ యండి. నజీర్ అహ్మద్ ప్రాతినిధ్య సంఘ నేత మహబూబ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లి పాల వారోత్సవాలు



**టేకులపల్లి, ఆగష్టు05, ప్రజాజ్యోతి :** తల్లి పాల వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడీ సెంటర్లలో నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ తార తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టించాలని, అప్పుడు వచ్చే ముర్రుపాలలో బలవర్ధకమైన న్యూట్రీషియన్లు, ప్రొటీన్లు ఉంటాయన్నారు. అవి ఇప్పించడం వలన బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, భవిష్యత్తులో ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని వారు తెలిపారు. తర్వాత గర్భిణీలు బాలింతలకు బ్రెడ్డు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పీహెచ్సీ ,డాక్టర్స్ సిహెచ్ఓ స్టాఫ్ నర్స్ ,డాక్టర్స్ , సి డిపో ఓ కేఎం తార , సూపర్వైజర్ నిర్మల, లక్ష్మి, అనురాధ, యశోద ,అంగన్వాడి టీచర్స్, గర్భిణీ బలింతలు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు





**ఇల్లందు, ఆగస్ట్ 5, ప్రజాజ్యోతి:** పట్టణంలోని పరదేశి బస్తి ననెంబర్ 1 అంగన్వాడి సెంటర్ లో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రోహిణి మాట్లాడుతూ ముర్రు పాలు తల్లి, బిడ్డలకు శ్రీరామరక్ష అన్నారు. శిశువుకు జన్మనిచ్చిన వెంటనే లభించే ఈ తొలి పాలను ప్రకృతి ప్రసాదించిన మొదటి టీకా గా అభివర్ణిస్తారని తెలిపారు. ముర్రు పాలలో పోషక యాంటీ బాడీలు పుష్కలంగా ఉంటాయని, అని ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాదిని వేస్తాయని పేర్కొన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని, ఏడవ నెల నుంచి తల్లిపాలతో పాటు అదనపు ఆహారం పెట్టాలని సూచించారు. అనంతరం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ పరిగి, అంగన్వాడీ టీచర్స్ ఉలింగ ధనలక్ష్మి , తారాబాయి, మాధవి, ఏఎన్ఎంస్ లు మీనా, లలిత, విమల, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ప్రజలు పాల్గొన్నారు.

# బోడేపూడి ఆశయ సాధనకు కృషి చేద్దాం

▪ సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వర్ధంతి సభ



**భద్రాచలం టౌన్, ఆగష్టు 5 (ప్రజాజ్యోతి):** మధిర మాజీశాసనసభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లా మార్క్సిస్టు పార్టీ నేత అమర జీవి కామ్రేడ్ బుడిపూడి వెంకటేశ్వరరావు ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబులు పిలుపునిచ్చారు. కామ్రేడ్ బోడేపూడి వెంకటేశ్వరరావు గారి 28వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా బోడెపూడి చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ కామ్రేడ్ బోడేపూ డి సిపిఎం పార్టీ శాసనసభాపక్ష నేతగా అన్ని పక్షాల మన్ననలు పొందారని, నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు సైతం తనవద్ద సూచనలు సలహాలు తీసు కునే వారిని అన్నారు. శాసనసభలో ప్రజల సమస్యలపై గలమెత్తారని అన్నారు. మధిర నియోజకవర్గం అభివృద్ధి తోపాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అనేక సమస్యలపై ప్రజా ఉద్యమాలలో భాగస్వామ్యం అయ్యారని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతాంగం సమస్యలపై ఆయనఎనలేని కృషి చేశారని అన్నా రు. నేడు దేశంలో రాష్ట్రంలో పరిపాలిస్తున్న పాలకుల ప్రజా వ్యతిరేక విధానా లపై పార్టీ శ్రేణులు పోరాడాలని పిలుపునిచ్చారు. అదే కామ్రేడ్ బోడిపూడి వెంకటేశ్వరరావుకి మనం ఇచ్చే ఘణ నివాళులు అని అన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నకిరికంటి నాగరాజు, కుంజా శ్రీనివాస్, ఎస్ భూపేంద్ర సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, ముత్తయ్య, మురళి పాల్గొన్నారు.

# అడివిని తలపిస్తూ శాంతి నగర్ కాలనీ

▪ కాలనీ లో సర్పాలు స్వైర విహారం





**భద్రాచలం టౌన్, ఆగష్టు 5 (ప్రజాజ్యోతి ) :** భద్రాచలం పట్టణంలోని శాంతినగర్ లో విష సర్పాలు స్వైర విహారం చేస్తున్నాయి. పలు మార్లు గ్రామపంచాయతీ ఈవో దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ ఈఓ నివాసనికి పక్కనే వున్న ఈ కాలనీ కాలనీలో అనేక సమస్యలు తాండవిస్తున్నాయి. వీధిలైట్లు, పరిసరాలు శుభ్రంగా లేక.. చుట్టూ చెట్లు పొదలు ఉండడంతో ఒకవైపు కుక్కలు మరోవైపు పాములు.. ఇంట్లోంచి బయటికి రావటానికి భయపడుతున్న కాలనీ ప్రజలు చీకటి పడితే వీధిలైట్లు లేక పాములు భయంతో బయటకు రావడానికి భయభ్రాంతులకు గురవుతున్నరాని కాలనీవాసులు పేర్కొన్నారు. రాత్రి వేళలో గోడల పైనుంచి పాములు ఇళ్లల్లోకి వస్తుండడంతో తెల్లవార్లు లైట్లు వేసి భయం భయంగా నివసిస్తున్న కాలనీవాసులు. పగలు రాత్రి తేడా లేకుండా పావులు రోడ్లపైకి వస్తున్నాయని వెంటనే చుట్టుపక్కల ఉన్న పొదలని శుభ్రం చేసి వీధిలైట్లు ఏర్పాటు చేయవలసిందిగా కాలనీవాసులు కోరుకుంటున్నారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ



**భద్రాచలం, ఆగస్టు 5,ప్రజాజ్యోతి :**భద్రాచలం తహశీల్దార్ కార్యాలయంలో లబ్దిదారులకు నూతన రేషన్కార్డుల పంపిణీ నిర్వహించారు. ముఖ్యఅతిధిగా హాజరైన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు లబ్దిదారులకు వాటిని పం పిణీ చేశారు. ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డుల మంజూరు చేసి మూడు నెలల పాటు రేషన్ అందించిందని, నూతన కార్డుదారులకు సెప్టెంబరు నుంచి రేషన్ అందించడం జరుగుతుందన్నారు. అర్హులందరికీ నిరంతరాయంగా రేషన్ కార్డుల అందించడం జరుగుతుందన్నారు.తహశీల్దార్ వెంక టేశ్వర్లు, డీటీ రాజులు, ఆర్ఎల్ నర్సింహారావు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## రామాలయంలో వైభవంగా పవిత్రోత్సవాలు

**భద్రాచలం, ఆగస్టు 5,ప్రజాజ్యోతి :**భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం నుంచి పవిత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. పవిత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం నిర్వహించారు. సాయంత్రం అగ్నిప్రతిష్ఠపవిత్ర ఆదివాసం, ఆదివాస హోమం, అష్టోత్తర శతకలస ఆవాహనం, వేడుకలను నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం విశేష స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు. ఈనెల 7న పవిత్రాలను స్వామివారికి ధరింపచేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## బహిరంగ మల మూత్ర విసర్జన వల్ల అంటు వ్యాధులు





**ఇల్లందు, ఆగస్ట్ 5, ప్రజాజ్యోతి :**బహిరంగ మల మూత్ర విసర్జన వల్ల అంటు వ్యాధులు వచ్చేఅందరికీ ఉందని మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ తెలి పారు. మంగళవారం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాల వద్ద గల సులబ్ కాంప్లెక్స్ పబ్లిక్ టాయిలెట్ యూసేజ్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత మరుగు దొడ్లు, ప్రజా మరుగుదొడ్లు మాత్రమే ఉపయోగించుకోవాలని, బహిరంగ మల, మూత్ర విసర్జన చేయవద్దని సూచించారు వర్షాకాలంలో అనేక రకాల అంటూ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని, ప్రజలందరూ మరుగుదొడ్లను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న సిడిపిఓ కేఎం తారకు



**టేకులపల్లి, ఆగస్టు05, ప్రజాజ్యోతి :** కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ ప్రవేశపెట్టిన ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమంలో లో భాగంగా అమలవున్న సంపూ ర్ణత అభియాన్ కార్యక్రమంలో విశిష్ట సేవలందించినందుకు ఐసిడిఎస్ టేకులపల్లి ప్రాజెక్టు ఎంపికైంది. ప్రాజెక్టు పరిధిలోని గుండాల మండలంలో 100% న్యూట్రిషన్ గర్భిణీలు, బాలింతలు,చిన్నారులు ,కిషోర్ బాలికలకు అందించినందుకు ఉత్తమ అవార్డు సిడిపిఓ కేఎం తారకు దక్కించుకున్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా సిడిపిఓతో పాటు సూపర్వైజర్లు స్వరాజ్యలక్ష్మి, ఖలీదా బేగం, పదిమంది అంగన్వాడీ టీచర్లు, పదిమంది హెల్పర్లు ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 5, ప్రజా జ్యోతి**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున 1 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే ఆల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ,గిరిజన ఆశ్రమ పాఠశాలలు ,వసతి గృహాలలో ప్రతి విద్యార్థులకు మాత్రలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత, బుద్ధిమద్యం, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడీలు సమన్వయంగా పనిచేసే ఈ ఒక్కరిని విడిచిపెట్టకుండా మాత్రలను ఇవ్వాలన్నారు, ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, అంగన్వాడి పిల్లలకు మాత్రలు అందించాలన్నారు. అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చి వయసుల వారీగా మాత్రల డోస్ ఇవ్వాలన్నారు. భోజనం తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. పాత్రలు వేసే ప్రదేశంలో తగినంత త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లాలో 3,36,136 మంది ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల వారు ఉన్నారని ఆయన తెలిపారు. వారి అందరికీ మాత్రలు అందించాలని తెలిపారు. ప్రత్యేక షెడ్యూల్ ని ఏర్పరచుకొని నులిపురుగుల నిర్మూలన మాత్రలు అందివ్వాలి అన్నారు. ప్రజలకు అల్బెండజోల్ మాత్రల ఉపయోగాలపై కళా జాతర బృందాలు , మహిళా సమాఖ్యల ద్వారా విస్తృత అవగాహన కల్పించి, పిల్లలందరూ మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. 11వ తేదీన మాత్రలు తీసుకొని వారికి 18వ తేదీన మాప్ అప్ డే నిర్వహించి మాత్రలు అందించాలన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలు అన్ని విద్యార్థులకు మాత్రలు అందేలా చూడాలని, అనంతరం నివేదికలు సమర్పించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి నులిపురుగుల నిర్మూలలకు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, సిపిఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, డాక్టర్ తేజశ్రీ, డాక్టర్ స్పందన, డాక్టర్ మధురం, డాక్టర్ భూపాల్ రెడ్డి, ఎండి ఫయాజుద్దీన్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లో అన్ని విధులు సమర్థవంతంగా నిర్వహించాలి : సీఐ



**టేకులపల్లి,ఆగష్టు05, ప్రజాజ్యోతి :** పోలీస్ స్టేషన్ లో అన్ని విధులు సమర్థవంతంగా నిర్వహించాలి అని పోలీస్ సిబ్బందికి సీఐ బత్తుల సత్యనారాయణ సూచించారు. ఎస్ హెచ్ ఓ కార్యాలయంలో పోలీస్ అధికారులు,సిబ్బంది తో సమావేశం నిమిత్తం మంగళవారం పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న డ్యూటీ ల గురించి, పని చేయు ప్రదేశం లో సమస్యలు, కుటుంబ తరుపున ఏవైనా సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. మహిళా సిబ్బంది, మెన్ తో సమానం గా పిటిషన్ ఎంక్వయిరీ, బ్లూకోల్ట్స్, పెట్రోలింగ్ డ్యూటీ, నైట్ డ్యూటీ, కోర్ట్ డ్యూటీ, పోలీస్ స్టేషన్ డ్యూటీలతో పాటు బయట డ్యూటీలు చేయడానికి ధైర్యంగా సిద్ధంగా ఉండాలని సిఐ తెలిపారు.పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితుల పట్ల మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలి అంటూ సిబ్బంది కి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయం సమీపంలో పారిశుధ్య పనులు



**ఇల్లందు, ఆగస్ట్ 5, ప్రజాజ్యోతి:**పట్టణంలోని 19వ వార్డు తహసీల్దార్ కార్యాలయం వద్ద గల పోచమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా పారిశుధ్య సమస్యలను మాజీ వార్డు కౌన్సిలర్ పత్తి స్వప్న రంజిత్ ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకువెళ్లగా పారిశుద్ధ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించడంతో మంగళవారం పనులను చేపట్టారు. సందర్భంగా మాజీ కౌన్సిలర్ పత్తి స్వప్న రంజిత్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి ఆచారంగా వస్తున్న ఈ పోచమ్మ తల్లి ఆలయం వద్దకు 19, 20 21, 22వ వార్డుల ప్రజలు అమ్మవారికి ప్రత్యేక పూజలు, బోనాలు సమర్పించడం జరుగుతుందన్నారు. పారిశుద్ధ సమస్యను ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకువెళ్ళగా వెంటనే పనులు చేపట్టాలని కమీషనర్ కు సూచించడం జరిగిందన్నారు. చెత్త, చెట్లు, ముళ్ళ పొదలను తొలగించడం జరిగిందని పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి కలవకుండా చూడడం జరుగుతుందన్నారు. సందర్భంగా ప్రజలు, భక్తులు ఎమ్మెల్యే, మాజీ కౌన్సిలర్ పత్తి స్వప్న రంజిత్, మున్సిపల్ కమిషనర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ప్రభుత్వ వైద్యాధికారి




**ఆళ్లపల్లి,ఆగస్టు 5 ప్రజాజ్యోతి :**ఆళ్లపల్లి మండలంలోని ఏజెన్సీ ప్రాంత ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందజేస్తున్న డిడిఓ ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్రకు, మర్కోడు సబ్ సెంటర్ ఆశ కార్యకర్త భారతికి బుధవారం సంపూర్ణత అభ్యన్ డిస్టిక్ అవార్డు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ విషయంపై డాక్టర్ సంఘమిత్ర మాట్లాడుతూ ఈ అవార్డు అందుకున్నందుకు గాను చాలా సంతోషంగా ఉందని నాకు సహకరించిన నా హాస్పటల్ సిబ్బందికి. ప్రజలకు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అందుకు గాను మండల ప్రజలు డాక్టర్ సంఘమిత్ర కు ప్రశంసల వర్షం కురిపిస్తూ. అభినందనలు తెలిపారు.

## అందరి చూపు బిఆర్ఎస్ వైపు...!

**చర్ల , ఆగష్టు 5(ప్రజా జ్యోతి ):**చర్ల మండలంలో మంగళవారం మామిడి గూడెం సిపిఐ శాఖ కార్యదర్శి ఇర్పా రామారావు, బెస్త కోత్తురు సిపిఐ శాఖ కార్యదర్శి మునిగేలా రామారావు ఆధ్వర్యంలో 30 కుటుంబాలు బిఆర్ ఎస్ పార్టీలో చేరారు . ఈ సందర్భగా వారు మాట్లాడుతూ కెసిఆర్ పాలన లో గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్ళాయని మళ్ళీ రాష్టంలో గులాబీ జెండా ఎగరాలని రాబోయే స్టానిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని పలువురు అన్నారు.మామిడి గూడెం లో ఇరప అబ్బాస్, కారం నర్సింహారావు, కారం జోగా రావు, బెస్త కొత్తూరులో జీడిగుంట్ల సతీష్,దొడ్డి మల్లయ్య, మునిగేలా సతీష్,మునిగేల పద్మ, సైదా, భద్రకేళి, తదితరులు మంగళవారం బిఆర్ ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్. మండల కో కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్, సీనియర్ నాయకులు తెల్లం లక్ష్మి నారాయణ. సమక్షంలో చేరారు.ఈ కార్యక్రమం లోభద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, చర్ల మండల పార్టీ కో. కన్వీనర్ పవన్ కుమార్,మాజీ ఎంపీటీసీ కుంజా నాగేశ్వరావు,మాజీ సర్పంచ్ కారం కన్నారావు, ఎస్ కె సాధిక్,తదితరులు ఉన్నారు.

